# నిర్భీతికి.. సప్తతి! 70



ఉద్యమకారుల వయసును అంకెల్లో చెప్పలేం.
సాగించిన పోరాటాలు,
సాధించిన విజయాల్లో లెక్కించాలి.

యోధుల ప్రస్థానాన్ని అక్షరాల్లో వర్ణించలేం.
బిగించిన పిడికిళ్లు
తెంచేసిన సంకెళ్లే చెబుతాయి.

పాలకుల ఘనతను ఎన్నికల చట్రంలో ఇమడ్చలేం.
ప్రాణం పోసిన ప్రాజెక్టులు
జీవం నింపిన చెరువుల్లో కొలవాలి.

జనం మనుషులకు జన్మదినాలుండవు.
నలుగురు నవ్వితే పండుగ.
పదిమందికి మేలైతే జాతర.

.. **కేసీఆర్** గురించి మాట్లాడుకోడానికి, పదేండ్ల పాలనలో వందేండ్ల అభివృద్ధిని గుర్తు చేసుకోడానికి సప్తతి ఒక సాకు మాత్రమే. ఏడు పదుల వయసులోనూ.. సప్తాశ్వాల సూర్యుడిలానే కేసీఆర్‌కూ అలసట తెలియదు. సరికొత్తగా ప్రభవిస్తూనే ఉంటాడు.. అబద్ధాల్ని ప్రశ్నిస్తూనే ఉంటాడు. అక్రమాల్ని నిలదీస్తూనే ఉంటాడు. అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. అంతిమంగా ఆయనది ప్రజా పక్షం. మొత్తంగా, కేసీఆర్ అనుభవాల వటవృక్షం. ఏడుపదుల జీవితం పోరాటాల సమాహారం, ఉద్యమాల మణిహారం. ఆ ఉద్గ్రంథంలోంచి కొన్ని ఘట్టాలు.. రాజీ తెలియని ఆ పోరాట గాథల్లోంచి కొన్ని పేజీలు..

... **తిగుళ్ల కృష్ణమూర్తి**, ఎడిటర్, నమస్తే తెలంగాణ